## యూరియా విక్రయ కేంద్రాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 18 ఫిబ్రవరి , 2026 | పేజీలు :08


## స్ఫూర్తిగా నిలవాలి..
# ఉన్నత స్థానాలకు ఎదగాలి

ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

మర్రిమడ్ల ఇఎంఆర్ఎస్‌లో ఇన్‌చార్జి కలెక్టర్ పరిశీలన

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలని.. ఉన్నత స్థానాలకు ఎదిగి తమ ప్రాంతం లోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్)లో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. సీబీఎస్ఈ విధానంలో పదో తరగతి మ్యాథ్స్ పరీక్షలు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైబ్రరీ పరిశీలించారు. స్కిల్ ఇండియా లో భాగంగా నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కింద విద్యాలయంలో రిటైల్ ల్యాబ్ లో విద్యార్థులు శిక్షణ పొందుతుండగా, ఇంచార్జి కలెక్టర్ వారితో మాట్లాడారు. వ్యాపారంలో మెలకువలు, వివిధ అంశాల్లో విద్యార్థులు పొందిన అనుభవాన్ని వివరించారు. అనంతరం 9వ తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు. అన్ని సబ్జెక్టులకు సంబందించిన సెలబస్ పూర్తి అయిందా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల పాఠాలు మరోసారి చదివి వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ తరగతిలోని అంశాలు పై తరగతుల్లో ఇంకా వివరంగా ఉంటాయని తెలిపారు. ఇప్పుడే ప్రతి సబ్జెక్టు, పాఠాలపై మంచి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ విద్యాలయంలో చదివేందుకు వచ్చిన మంచి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివిధ వృత్తులు, ఆర్మీ, ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఇంచార్జి కలెక్టర్ ఆకాంక్షించారు.



**మధ్యాహ్న భోజనం తయారీ పరిశీలన..**

విద్యాలయంలో మధ్యాహ్న భోజనం తయారీని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం సిద్ధం చేసిన ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, పప్పులు, ఇతర పదార్థాల నాణ్యతా, గడువు తేదీని పరిశీలించారు. కిచెన్, స్టోర్ రూం నిర్వహణపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ రామ్ సూరత్ యాదవ్, తహసీల్దార్ వరలక్ష్మి , ఎంపీడీఓ స్నిగ్ధ, పీఆర్, హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో అందే వివిధ వైద్య సేవలను
# ప్రజలు వినియోగించుకోవాలి




కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** ఆసుపత్రిలో అందే వివిధ వైద్య చికిత్సలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం పెద్దపల్లి పట్టణంలో ఉన్న జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 లక్షల రూపాయలతో కంటి శస్త్ర చికిత్స విభాగంలో నూతనంగా కొనుగోలు చేసిన ఫాకో యంత్రం పని తీరు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. కంటి శస్త్ర చికిత్స లను అత్యాధునిక పద్ధతుల్లో విజయవంతంగా చేసేందుకు వినియోగించే ఈ ఫాకో యంత్రం పెద్దపెల్లి జిల్లాలోలోనే ప్రథమంగా ప్రభుత్వ ఆసుపత్రిలోఏర్పాటు చేయడం జరిగిందని అవసరమైన ప్రజలు దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, కంటి శస్త్ర చికిత్స నిపుణులు డా సబిహా సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాస్పిటల్ లో లభించుచున్నయూరాలజీ సేవలు, లాప్రోస్కోపిక్ సర్జరీ సేవలు , హిస్టెరెక్టమీ,డెలివరీలు, స్కానింగ్ మరియు టిఫా స్కానింగ్ , రూట్ కెనాల్ చికిత్స సేవలు, నవ జాతి శిశు కేంద్రం సేవలు, ఆర్థో సర్జరీ సేవలు ,ఆర్థోస్కోపిక్ సర్జరీ సేవలు, 2D ఎకో సేవలు, డయాలసిస్ సేవలు, కంటి సంబంధిత ఫాకో సర్జరీ సేవలు, టి హబ్ సేవలు పూర్తి స్థాయిలో ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

# రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక ఆకర్షణగా మంత్రి అడ్లూరి

**ప్రజాపక్షం/ధర్మపురి :** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేరు మారుమ్రోగుతోంది.మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ధర్మపురి పురపాలికలోని 15 వార్డులకు 15 వార్డులను కాంగ్రేస్ అభ్యర్థులు విజయదుందిభి మోగించిన సందర్భంగా మంత్రి మండలిలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. రాష్ట్రంలో కొడంగల్ మినహా ఏ మున్సిపాలిటీ లోనూ సాధ్యంకాని విధంగా ప్రతిపక్షం అనేది లేకుండా సగర్వంగా ధర్మపురి బల్దియాపై కాంగ్రేస్ జెండా ఎగురవేయడం అందర్నీ ఆశ్చర్య చకితులను చేసింది.ఇంతటి ఘనవిజయం అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ ను మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.మంత్రి అడ్లూరి రాజకీయ చతురత ధర్మపురి ప్రజల విశ్వాసమే కాకుండా కాంగ్రేస్ ప్రభుత్వ పాలనకు లభించిన గీటురాయిగా ఈ ఘనవిజయాన్ని విశ్లేషకులు చెప్పుకుంటున్నారు.ఒకప్పుడు ధర్మపురి బీఆర్ఎస్ కంచుకోటగా చెప్పుకోగా నేడు కాంగ్రేస్ కు విశ్వాస కోటాగా ఎన్నికలు ఫలితాలు చెబుతున్నాయి.మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో సైతం ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని149 గ్రామపంచాయతీ లలో 108 మంది కాంగ్రేస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులే గెలుపొందడం ఇప్పుడు ధర్మపురి బల్దియాలో ఘనవిజయం సాధించడం మంత్రి అడ్లూరి మార్క్ గా పేర్కొంటున్నారు.2009లో నియోజకవర్గాల పునర్విభజన లో ధర్మపురి నియోజకవర్గంగా ఏర్పడగా ప్రతీసారి అడ్లూరి పోటీపడ్డారు.2023 లో విజయం సాధించిన నాటి నుండి అభివృద్దే మంత్రంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకొంటూ ఆత్మీయుడిలా వెన్నంటి ఉండటంతో అందరూ మంత్రి అడ్లూరిపై పూర్తి విశ్వాసం వుంచారని చెప్పవచ్చు.ఎన్నికల్లో పలుమార్లు ఒడినప్పటికీ నియోజకవర్గ ప్రజల్లో ఉంటూ సమస్యలపై నాటి ప్రభుత్వంతో పోరాడారు.నేడు మంత్రిగా ఓ హోదాలో ఉన్నప్పటికీ సామాన్యుడిలా ముందుకు సాగుతూ రోల్ మోడల్ గా నిలుస్తున్నారు. వరుస ఘనవిజయాలతో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్న అడ్లూరి రాజకీయ ప్రస్థానాన్ని నేటి యువనాయకులు ఓ పాఠంలా నేరుకోవాల్సిన అవసరం ఉందంటే అతిశయోక్తి కాదేమో. ఆయన ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు,ఓటములు, అవమానాలు అన్నీ దాటుకుంటూ సాగించిన ప్రయాణం అందరికీ ప్రేరణగా నిలుస్తోంది.అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలాగా ముందుకు సాగుతున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ రానున్న రోజుల్లో నియోజకవర్గంపై మరింత పట్టు సాధించడం ఖాయమని ప్రతీ నోటా వినిపిస్తోంది.



**ప్రజాపక్షం/కరీంనగర్:**

జెఇఇ మెయిన్స్ 2026 ఫేజ్ 1 లో కరీంనగర్ షాహీన్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు విశిష్ట ఫలితాలు సాధించి సంస్థకు గౌరవం తీసుకొచ్చారనీ కళాశాల చైర్మన్ సయ్యద్ అజాజ్ తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన విజయోత్సవ సభలో సయ్యద్ అద్నాన్ అహ్మద్ 97.99, సనా మహీన్ 90.25, జారా నిసార్ 83.74 సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, షాహీన్ జూనియర్ కాలేజ్ అందిస్తున్న నాణ్యమైన విద్యకు, మార్గదర్శకత్వానికి నిదర్శనమని తెలిపారు.

## జెఇఇ మెయిన్స్‌లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులు భవిష్యత్తులో కూడా మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందంతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## 108 వాహనం తనిఖీ

**ప్రజాపక్షం/శంకరపట్నం:**కేశవపట్నం 108 అంబులెన్స్‌ను మంగళవారం జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ ఆకస్మిక తనిఖీ చేశారు.అంబులెన్స్‌లో ఉన్న వైద్య పరికరాలను,రోగులకు సంబంధించిన ఔషధాలను,రికార్డులను జిల్లా మేనేజర్ ఇమ్రాన్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అంబులెన్స్ లో క్షతగాత్రులను తరలించే సమయంలో ప్రథమ చికిత్స తప్పనిసరిగా రోగికి అందించాలని ఆయన సూచించారు.అంబులెన్స్‌లో ఆక్సిజన్ ఎల్లాప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యం అని పేర్కొన్నారు.కేశవపట్నం 108 సిబ్బంది పని తీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి పైలట్ ఖలీల్ పాల్గొన్నారు.

## కరీంనగర్ నూతన మేయర్‌కు సన్మానం



**ప్రజాపక్షం/శంకరపట్నం:**కరీంనగర్‌లో నూతనంగా ఎన్నికైనా మేయర్ కొలగాని శ్రీనివాస్‌ను శంకరపట్నం బిజేపి నాయకులు మంళవారం తన నివాసం తీగలగుంట పల్లేలో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.మేయర్‌ను కలసిన వారిలో బిజేపి మండల అధ్యక్షులు ఎనుగుల అనిల్ ,జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి,నాయకులు కొయ్యడ అశోక్,రాసమల్ల శ్రీనివాస్,బిజిలి సారయ్య,పోతునూరి రాజు,అరవింద్,ఉన్నారు.

## ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/గంగాధర:**రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాల్లో 202627 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైందని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల సుమంత్ తెలిపారు. ఉచిత ప్రవేశాలలో అర్హత కలిగిన విధ్యార్థులందరూ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, పుస్తకాలు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. పేద, మద్యతరగతి కుటుంబాల విధ్యార్థులకు మోడల్ గురుకులాల వంటి విద్య గొప్ప వరమని, వీటిలో చదివి ఎంతో మంది విధ్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని తెలియజేశారు. ఉచిత విద్య ప్రవేశాలకు సంబంధించిన ఆన్‌లైన్ ధరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని, అదేవిధంగా మోడల్ స్కూల్ మైనార్టీ ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకునే విధ్యార్థులు తప్పనిసరిగా ఫోటో, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ సర్టిఫికెట్ వంటి అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకుని తమ సమీపంలోని మీ సేవా కేంద్రం, ఆన్‌లైన్ కేంద్రంలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాలం ప్రతి అర్హత గల విధ్యార్థి తప్పక వినియోగించుకుని తమ భవిష్యత్తును బంగారు బాటలో నడిపించుకోవాలని తాళ్ల సుమంత్ విజ్ఞప్తి చేశారు.

# తీర్థ యాత్రలకు వెళ్ళేందుకు ప్రత్యేక రైళ్లు

### భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు పేరుతో అందుబాటులోకి

**ప్రజాపక్షం/కరీంనగర్:**తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం మార్చ్ 21వ తేదీ నుండి మే 21 వ తేదీ లలో 4 ప్రత్యేక ప్యాకేజీలను సిసిభారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు" ద్వారా హైదరాబాద్ నుండి ప్రరంభిస్తున్నట్లు ఐఆర్‌సిటిసిటూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ కరీంనగర్ రైల్వేస్టేషన్ లో జరిగిన మీడియా సమావేశం లో తెలిపారు. ఈ సందర్భంగా యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు. (ఎస్‌సిజెడ్‌బిజి 53) : (తిరువణ్ణామలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రవేండ్రం, తిరుచ్చి, తంజావూరు) ఈ యాత్ర మార్చ్ 21న ప్రారంభమై 28వ తేదీ వరకు ఉంటుంది. ఇందులో ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14,700, 3 ఎసిధర 22,300, 2 ఎసి ధర 28,700, ఉంటుందన్నారు. ఈ యాత్ర సికింద్రాబాద్, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా వెళ్లనున్నట్లు తెలిపారు.సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర (ఎస్‌సిజెడ్‌బిజి 55): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ ఓంకారేశ్వర్) ద్వారక (నాగేశ్వర్), సోమనాథ్ (సోమ్నాథ్), పూణే (భీమశంకర్), నాసిక్ (త్రయంబకేశ్వర్), ఔరంగాబాద్ (గ్రీష్ణేశ్వర్). ఈ యాత్ర ఏప్రిల్ 14న ప్రారంభమై 24 వ తేదీ వరకు కొనసాగుతుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 17,600, 3 ఏసీ ధర 26,700, 2 ఏసీ ధర 34,600, ఉంటుందని, ఈ యాత్ర సికింద్రాబాద్, కామారెడ్డి,నిజామాబాద్ ధర్మాబాద్, ముద్ఖేడ్ నాందేడ్, పూర్ణ మీదుగావెళ్తుందని తెలిపారు. అయోధ్యకాశీ: బైద్యనాథ్ ధామ్ దర్శన్ యాత్ర (ఎస్‌సిజెడ్‌బిజి 56): పూరి కోణార్క్ బైద్యనాథ్ ధామ్ వారణాసి అయోధ్య ప్రయాగ్రాజ్, ఈ యాత్ర ఏప్రిల్ 28వ తేదీన ప్రారంభమై మే 5 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16,700, 3 ఏసీ ధర 26,100, 2 ఏసీ ధర 34,100, ఉంటుందని, ఈ యాత్ర సికింద్రాబాద్, కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం, తణుకు,నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని,దువ్వాడ, పెందుర్తి, విజయనగరం. మీదుగావెళ్లనుందనున్నట్లు తెలిపారు. హరిద్వార్‌మాతావైష్ణోదేవిరిషికేష్‌యాత్ర: (ఎస్‌సిజెడ్‌బిజి 57):మధుబృందావనంమాతా వైష్ణోదేవిహరిద్వార్‌రిషికేశ్. ఈ యాత్ర మే 12వ తేదీన ప్రరంభమై మే 21వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16,500, 3 ఏసీ ధర 25,700, 2 ఏసీ ధర 33,400, ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ , జనగాం కాజీపేట పెద్దపల్లి , మంచిర్యాల్ , బెల్లంపల్లి,సిర్పూర్ కాగజ్ నగర్ బల్హార్షా , వార్ధా, నాగ్‌పూర్.మీదుగావెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రైలు లో 705 మంది ప్రయాణికులు ఉంటారని, ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారని తెలిపారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701,9281030727,9281030759లకు సంప్రదించాలని. మరిన్ని వివరణలకు www.irctctourism.com వెబ్సైట్ ని సంప్రదించాలని తేలిపారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌సిటిసి టూరిజం మానిటర్స్ ప్రశాంత్, శ్రీకాంత్, ట్రావెల్ ఎజెంట్లు, తదితరులు పాల్గొన్నారు.నల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్ రమేష్ బాబు, అడిషనల్ డీసీపీ వెంకటరమణ పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ కళాశాలలో ప్రవేశాలకు అధ్యాపకుల ప్రచారం



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:**ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) అధ్యాపకులు 2026 27 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా సైన్స్ వింగ్ జూనియర్ కలాశాల కరీంనగర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల మానకొండూర్, తెలంగాణ మోడల్ కళాశాల శంకరపట్నం, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ దేవంపల్లి తదితర జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సంధర్బంగా అధ్యాపకులు విధ్యార్థులకు ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఉన్న కోర్సుల వివరాలు, విధ్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించ తెలియజేశారు. ఈ సంధర్బంగా జూనియన్ కళాశాల ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులతో సమావేశమై ఎస్ఆర్ఆర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకునే విధంగా విధ్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. అధ్యాపకులు ఎం.వెంకటేశ్వర్లు, జి.రాజేందర్, డా.ఎ.చంద్రశేఖర్, ఎ.రాంకిషన్, ఐ.గోపి, డా.ఎం.అర్చన, డాక్టర్ కె.సునీత, డాక్టర్ ఎ.రాజశ్రీ, డాక్టర్ ఎండి తాహెర్ హుస్సేన్, ఎం.శిరీష, బి.నర్మదలు అడ్మిషన్ల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సంధర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్‌లు పి.నితిన్, టి.రాజయ్య, అడ్మిషన్ కమిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ కె.సురేందర్ రెడ్డి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, దోస్త్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.రామకృష్ణ ప్రచారానికి వెళ్లిన అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు.

## నిరాశతో చేసిన రాజకీయ నాటకం మాత్రమే

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు




**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల తర్వాత కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలపై పూర్తిగా నిరాశతో చేసిన రాజకీయ నాటకం మాత్రమేనని, తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో హుజురాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట, సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి వంటి మున్సిపాలిటీల్లో బీజేపీని గెలిపించలేకపోయిన నాయకుడు ఇప్పుడు ఒకే ఒక్క మేయర్ విజయంపై అహంకార రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు అన్నారు. కరీంనగర్ మేయర్ ఎన్నికలపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి.రామకృష్ణారావు మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఆర్ మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధి గురించి మాట్లాడాల్సింది పోయి కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుట్ర అంటూ కల్పిత కథలు చెప్పడం రాజకీయ పరిపక్వత కాదన్నారు. మేయర్ పదవి మోదీ, అమిత్ షాలకు గిఫ్ట్ అంటున్నారు. ప్రజలకు రిటర్న్ గిఫ్ట్ ఎక్కడ? అని ప్రశ్నించారు. అలా అయితే కరీంనగర్ ప్రజలకు అభివృద్ధి రూపంలో రిటర్న్ గిఫ్ట్ తేవాలని డిమాండ్ చేశారు. బండి స్వయంగా ఒక మాస్టర్ ప్లాన్ రూపంలో కుట్రను రూపొందించాడని, కరీంనగర్‌లో మరో శక్తికేంద్రం ఏర్పడ కూడదనే ఉద్దేశంతో బీజేపీ మేయర్ ఏర్పాటుపై బండి సంజయ్ ఆసక్తి చూపలేదని ఆరోపించారు. స్వతంత్ర కార్పొరేటర్లను ఉద్దేశపూర్వకంగా సమీకరించలేదని, బీజేపీలో చేరేందుకు ముందుకు వచ్చిన నలుగురు స్వతంత్ర కార్పొరేటర్లను తిరస్కరించారని అన్నారు. కాంగ్రెస్‌కు పరోక్షంగా సహాయం చేయడానికి అన్ని రాజకీయ డ్రామాలు చేసి, తన శిబిరంలో ఉన్న ఇద్దరు కార్పొరేటర్లను విడుదల చేశాడని అన్నారు. ఇది అతని కుట్రకు స్పష్టమైన సాక్ష్యమని, దాని ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని భావించాడని, కానీ బీఆర్ఎస్ అది జరుగకుండా చేశామన్నారు. బీఆర్ఎస్ ఎప్పుడూ బీజేపీ మేయర్ ఏర్పాటును అడ్డుకోలేదన్నారు. తనను తాను హీరోగా ప్రాజెక్ట్ చేసుకోవడం.. ఊహాజనిత విలన్ సృష్టించడం, తరువాత సానుభూతి కోసం రాజకీయ నాటకం ఆడడం తానే హీరో, తానే బాధితుడు, ఎదుటి వాళ్లు విలన్లు అనే రాజకీయ స్క్రిప్ట్ రాస్తూ సానుభూతి సంపాదించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేవలం ఒక్క మున్సిపాలిటీలో గెలిచి రాష్ట్రంలో బీజేపీనే ప్రత్యామ్నాయం అని చెప్పడం రాజకీయ అవివేకమన్నారు. బీఆర్ఎస్ 18 మున్సిపాలిటీల్లో విజయం సాధించిందని తెలిపారు. సిర్పూర్ కాగజ్ నగర్, నర్సాపూర్,అలియాబాద్, మెట్ పల్లి, ఆమనగల్లు లో బీజేపీ మద్దతుతో కాంగ్రెస్ చైర్మన్లు అయ్యారని, డబుల్ స్టాండర్డ్స్ ఎందుకు? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎప్పుడూ అభివృద్ధి రాజకీయాలనే చేస్తుందని,నిరాధార ఆరోపణలు, ఊహా కథలు, భావోద్వేగ ప్రసంగాలు ప్రజలను ఎక్కువ రోజులు మభ్యపెట్టలేవని అన్నారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నగర్ అధ్యక్షుడు చల్లా హరిశంకర్, మాజీ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు స్వరాజ్య వేదిక రూరల్ డెవలప్‌మెంట్ సర్వీస్ సొసైటీ ద్వారా ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ఇల్లందకుంట గ్రామానికి చెందిన చెందిన కనుమల్ల పోషెట్టి కౌలు రైతు అప్పుల బాధతో 11012023 నాడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. భూమిని కౌలు తీసుకొని వరి, మక్కాజొన్న సాగు చేసినాడు. పంట దిగుబడి రాకపోవడం వలన 5 లక్షల వరకు అప్పులు అయినాయి. తెచ్చిన అప్పు తీర్చే మార్గం లేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోనారు ఈ కుటుంబాన్ని రైతు స్వరాజ్య వేదిక తరపున పరామర్శ చేసి వారి కుటుంబానికి రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ సంస్థ ద్వారా రూ.50,000/లు ఆర్థిక సహాయంతో బర్రె కొని ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వల్లనే తగిన ఆదాయం రాక తెచ్చిన అప్పులు తీర్చే మార్గం లేక కలత చెందిన రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రవేశపెట్టిన 194 జిఓల ద్వారా రైతు ఆత్మహత్య కుటుంబాలకు రూ.6,00,000/లు, నష్టపరిహారం చెల్లించాలని అదే విధంగా రైతు ఆత్మహత్య కుటుంబాలను త్రిసభ్య కమిటీ ద్వారా గుర్తించి అర్హులైన కుటుంబాలకు, ఎక్స్ గ్రేషియ చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రైతు ఆత్మహత్య కుటుంబాలకు రైతు స్వరాజ్య వేదిక, ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక జిల్లా కమిటీ సభ్యులు కన్నూరి సదానందం, ఇంజం చైతన్య,వంగా రామకృష్ణ తో పాటు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/రామడుగు:**ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలని వెదిర గెజిటెడ్ హెచ్ఎం కె.రాజమౌళి అన్నారు. మండలంలోని వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో పదో తరగతి విద్యార్థుల సీసీఈ బుక్స్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర, సమగ్ర మూల్యాంకనం అనేది విద్యార్థుల విద్యా, సహవిద్యాంశాల సమగ్ర వికాసాన్ని అంచనా వేసే ఆధారితమని, సీసీఈ విధానంతో బట్టీ చదువులను తగ్గించి, ఏడాదంతా చిన్న చిన్న పరీక్షలు, నిత్యకృత్యాల ద్వారా నిరంతరం మూల్యాంకనం చేస్తూ విద్యార్థులపై వార్షిక పరీక్షల ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించి, సమగ్ర వికాసానికి, సృజనాత్మకతకు తోడ్పడుతుందన్నారు. ఈ విధానం కేవలం మార్కుల కోసం కాకుండా విద్యార్థి నిజమైన అభ్యాసం, పెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో టీం మెంబర్లు కె.దయాకర్, ఎం.వనజాదేవి, స్కూల్ హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్, కోకరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ పాల్గొన్నారు.

## ఫ్లెక్సీని చింపేసిన వ్యక్తులు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని హమురబాద్ కొంతమంది వ్యక్తులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పై అభిమానముతో సమ్మక్కసారలమ్మ జాతర,మహాశివరాత్రి జాతర సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు ఒక ప్రత్యేక ఫ్లెక్సీని ఏర్పాటు చేసుకున్నారు.ఆ ఫ్లెక్సీని ఇటీవలే కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు చింపివేశారు.

## ముస్లిం ఉద్యోగులకు రంజాన్ మాసంలో వెసులుబాటు

**ప్రజాపక్షం/పెద్దపల్లి:**పవిత్ర రంజాన్ మాసాన్ని దృష్టిలో పెట్టుకొని గత సంవత్సరం మాదిరిగా ముస్లిం ఉద్యోగులు ఉపాధ్యాయులు ఔట్సోర్సింగ్ సిబ్బందికి సమయపాలనలో ప్రభుత్వం వెసులుబాటు కల్పించడంపై తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం డి ఫయాజ్ అలీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కార్యాలయం నుంచి గంట ముందే వెళ్లేందుకు ప్రభుత్వం ముస్లిం ఉద్యోగులకు అనుమతించిందని పేర్కొన్నారు. ఈ నెల 19 నుంచి మార్చ్ 20 వరకు వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. రంజాన్ మాసం ప్రారంభం నుంచి ముస్లిం ఉద్యోగులు సాయంత్రం నాలుగు గంటలకే కార్యాలయం నుంచి వెళ్ళవచ్చని పేర్కొన్నారు.

## అనారోగ్య సమస్యలతో వృద్ధుడి ఆత్మహత్య

**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండల కేంద్రంలోని కంచర్ల గ్రామానికి చెందిన గొళ్ళెం శివయ్య(85) అనే వృద్ధుడు మంగళవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శివయ్య గత కొద్ది కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని, ఆరోగ్యం సహకరించక ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతినికి భార్య శివవ్వ, ఇద్దరు కొడుకులు, నలుగురు కూతుళ్లు ఉన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ఆలయ ఇఒకు సన్మానం

**ప్రజాపక్షం/వేములవాడ:** శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి మహాశివ రాత్రి సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. జాతరకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ ఈవో ఎల్ రమాదేవి ని ఆలయ ఉద్యోగులు కందువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈవో ఎల్ రమాదేవి మాట్లాడుతూ మహాశివరాత్రి జాతరను విజయవంతం చేయడంలో సహకరించిన జాతర చైర్పర్సన్, జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ కు, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే కు, అలాగే వివిధ శాఖల అధికారులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ ఉద్యోగులతో పాటు ప్రత్యేకంగా ఔట్సోర్సింగ్, హౌస్‌కీపింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి జాతర విజయవంతానికి తోడ్పడ్డారని అభినందించారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

### నిరుపేద మహిళ కుటుంబానికి రూ.లక్ష యాభై వేల ఎల్ఓసి చెక్కు అందజేత



**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మారుపాక భారతమ్మ కి 1,50,000 వేల రూపాయల విలువ గల ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు.అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మారుపాక భారతమ్మ కి అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ దృష్టికి బాధిత కుటుంబ సభ్యులు తీసుకెళ్లగా ఇదే విషయంపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి బాలాజీ, సదానందం తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 1,50,000 వేల ఎల్ వో సి చెక్కును మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ చెక్కును ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందచేయడం జరిగింది.చికిత్స కోసం 1,50,000వేల రూపాయల చెక్కును మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి సిఎం కప్ జూడో పోటీలకు మానేరు విద్యార్థులు



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో మంగళవారం నుంచి జరగనున్న రాష్ట్రస్థాయి సిఎం కప్ జూడో చాంపియన్‌షిప్ పోటీలకు కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు విద్యాసంస్థల పిఈటి సిలువేరి మహేందర్ తెలిపారు. ఇటీవల పెద్దపల్లి, సిరిసిల్లలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో రాణించిన పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు రాష్ట్రపోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. ప్రతి సంవత్సరం జరుగుతున్న సిఎం కప్ పోటీల్లో పాఠశాల నుంచి అత్యధిక మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. క్రీడల్లో రాణించినట్లు విద్యలోనూ రాణించాలని విద్యార్థులకు సూచించారు. విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీత రెడ్డి, ప్రిన్సిపల్ సరితారెడ్డితో పాటు పిఈటిలు మహేందర్, తిరుపతి, స్వామి, జహీదా, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# బిఆర్ఎస్ ఆరోపణలు అర్థరహితం

### కాంగ్రెస్ నాయకుడు అనంతుల రమేష్



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కార్పొరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ప్రజలు చీత్కరించి సింగిల్ డిజిట్‌కు పరిమితం చేసినా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నాయకుడు అనంతుల రమేష్ మండిపడ్డారు. బిజెపికి మేయర్ పదవి కాంగ్రెస్ పార్టీ గిఫ్ట్ ఇచ్చిందని బిఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేయడం అర్థరహితమని ఖండించారు. బిజెపితో బిఆర్ఎస్ నేతలు లోపాయికారీ ఒప్పందం చేసుకుని చేతులెత్తకుండా కోట్ల రూపాయలు చేతులు మారాయని ప్రజలు చర్చించుకుంటున్నారని ఆరోపించారు. మంగళవారం కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థులతో కలిసి అనంతుల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్ నేతలు పిచ్చి పిచ్చి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కొత్తగా ఎన్నికైన నగరపాలక సంస్థ పాలకవర్గ సభ్యులు మేయర్, డిప్యూటీ మేయర్‌లకు అభినందనలు తెలిపారు. ఏం బలం చూసుకుని క్యాంపుకు వెళ్లారని బిఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. బిఆర్ఎస్ నేతలు బిజెపితో చీకటి ఒప్పందం చేసుకుని మేయర్ స్థానాన్ని గిఫ్ట్‌గా ఇచ్చారని చెప్పారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికకు బిఆర్ఎస్ కార్పొరేటర్లు వచ్చి చేతులెత్తకుండా మౌనంగా ఉండడం వెనుక అంతర్యమేమిటో అందరికీ తెలుసునన్నారు. సమావేశంలో కాంగ్రెస్ ఓటమి పాలైన కార్పొరేటర్ అభ్యర్థులు కొలగాని అనిల్, మిడిదొడ్డి కపిల్ మాధవ్, తాండ్ర శంకర్ బాబు, పూర్ణచందర్, జల్లోజు శ్రీనివాస్, అట్టెపు అంజలి ప్రభ వేణు, రుద్రాక్ష మాధురి కృష్ణ పాల్గొన్నారు.

## ఒయు నుంచి డాక్టరేట్ అందుకున్న చెప్యాలవాసి



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఫిజిక్స్ అధ్యాపకుడు మోదిగంపల్లి సురేష్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ అవార్డును ప్రకటించింది. ఫిజిక్స్ విభాగంలో 'డెవలప్‌మెంట్ ఆఫ్ ఫీజో ఎలక్ట్రిక్ అండ్ ఫెర్రో ఎలక్ట్రిక్ మెటీరియల్స్ ఫర్ సెన్సార్ అప్లికేషన్స్' అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ కె.సాధన పర్యవేక్షణలో తన పరిశోధనను కొనసాగించి పరిశోధన గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. పరిశోధనను పరిశీలించిన విశ్వవిద్యాలయం ఇటీవల మోదిగంపల్లి సురేష్‌కు డాక్టర్ ప్రకటించింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తన పరిశోధనకు సహకరించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం, చెప్యాల గ్రామంలో మోదిగంపల్లి దేవయ్య విజయ దంపతులకు సంతానంలో చివరి సంతానంగా జన్మించి జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రాథమిక విద్యాభ్యాసం స్థానిక చెప్యాల గ్రామంలో పూర్తి చేసుకుని, ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ మేడిపల్లిలో, డిగ్రీ కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో పూర్తి చేసి, ఎంఎస్‌సి ఫిజిక్స్ అండ్ బిఈడి ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేసి ఉన్నత విద్య కోసం ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించే సెట్ ప్రవేశ పరీక్ష రాసి ర్యాంకును సాధించి పిహెచ్‌డిలో ప్రవేశం పొందాడు. కుటుంబ పోషణ కోసం అధ్యాపక వృత్తిని కొనసాగిస్తున్నాడు. జీవితంలో ఎవరికీ తలవంచకుండా అనేక ఆటుపోట్లను ఎదురించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే ఆకాంక్షతో ముందుకు సాగుతూ పిహెచ్‌డి పట్టాను అందుకోవడంతో లలిత చిన్నారు హద్విత సూర్య, ప్రిష సూర్యతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పదవ తరగతి లో 100 శాతం ఫలితాలు సాధించాలి

**ప్రజాపక్షం/ రాయికల్ :** పదవ తరగతి వార్షిక పరీక్షలలో 100 శాతం ఫలితాలు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అన్నారు.మంగళవారం సాయంత్రం ప్రత్యేక తరగతులను సర్పంచ్, మాజీ ఎంపిపి, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం పాఠశలకు హాజరు కావాలని చదువుతోనే బంగారు భవిష్యత్తు లభిస్తుందని, పాఠశాలకు, మీకేమైనా అవసరాలు ఉంటే గ్రామ సర్పంచ్ గా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, పదవ వార్షిక పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని, పై చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి, వార్డు సభ్యులు కొక్కెర రాజేందర్ యాదవ్, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, పాఠశాల హిందీ ఉపాధ్యాయులు, రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన కళాశాల అధ్యాపకులు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య మంగళవారం చిల్వాకోడూర్ గ్రామంలో గల ఉన్నత పాఠశాల ను సందర్శించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మల్లయ్య పదవ వ తరగతి విద్యార్థుల తో మాట్లాడుతూ మా కళాశాలలో నాణ్యమైన విద్య తో పాటు ఉపకార వేతనాలు, పుస్తకాలు ఉచితంగా అందజేస్తామని తెలిపారు .కళాశాలలో అనుభవం కల అధ్యాపకులు ఉన్నారని,ఆన్లైన్ బోధన, టీ వీ ప్యానల్స్ ద్వారా ప్రత్యక్ష బోధన ఒత్తిడి లేని విద్య ఉచితంగా లభిస్తుందని ప్రిన్సిపాల్ విద్యార్థులకు వివరించారు. కళాశాలలో యోగా, ధ్యానం,డ్రగ్స్ పైన అవగాహన తో పాటు టెలి మానస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విద్యార్థులకు అధ్యాపకులు వివరించారు.అంతేకాకుండా గత సంవత్సరం మా కళాశాల లో చదివిన విద్యార్థులకు మెడికల్ ఇంజనీరింగ్ సీట్ లభించాయని విద్యార్థులకు తెలియజేశారు.కాబట్టి విద్యార్థులు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్ లో జాయిన్ కావాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య ,రాంప్రసాద్, సంతోష్ కుమార్,నాగలక్ష్మి అధ్యాపకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ

**ప్రజాపక్షం/ముత్తారం :** తన గ్రామాన్ని పారిశుద్ధ్యరహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని సీతంపల్లి గ్రామ సర్పంచ్ ఇంద్ల కృష్ణవేణి సదానందం నిత్యం గ్రామ పంచాయతీ సిబ్బందిచే పారిశుద్ధ్య పనులు చేపిస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తూ గ్రామాన్ని పారిశుద్ధ్య రహిత గ్రామంగా సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూఉదయం 9 గంటలకే పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో విధులు నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని సర్పంచ్ ఇంద్ల కృష్ణవేణి సదానందం తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి గ్రామస్తులందరూ సహకరిస్తూ ఉండాలని సూచించారు.

## కిక్ బాక్సింగ్ స్టేట్ లెవెల్‌కి సెలెక్ట్ అయిన విద్యార్థులు



**ప్రజాపక్షం /ముస్తాబాద్ :** సిరిసిల్ల జరిగిన సీఎం కప్ 2026 డిస్ట్రిక్ట్ లో గోల్డ్ మెడల్ సాధించి స్టేట్ కి సెలెక్ట్ అయిన ముగ్గురు విద్యార్థులు అండర్ 60 కేజీ గర్ల్స్ అయేషా, అండర్ 63కేజీ బాయ్స్ సృజన్, అండర్ 69 కేజీ బాయ్స్ రిశ్విత్, డిస్ట్రిక్ లెవెల్ లో ముగురికి సృజన్,రిశ్విత్ ,ఆయేషా కి బంగారు పథకాలు మరియు ముగ్గురు అఖిల్, అలీషా ,వర్షిత కి వెండి పథకాలు వచ్చాయి. బంగారు పథకాలు వచ్చిన వారిని స్టేట్ లెవెల్ కి పంపించడం జరుగుతుంది. ఈ యొక్క పథకాలను డైనో అజ్మీరా రాందాస్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది ఈ యొక్క పోటీలకు రాఘవేంద్ర స్కూల్ కిక్ బాక్సింగ్ కోచ్ వోద్నాల శ్రీనివాస్,కరెస్పాండెంట్ నరేష్,హెడ్ మాస్టారు మంజుల అపర్ణ , ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/చొప్పదండి:**మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు బత్తిని సంపత్‌గౌడ్‌ల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, మాజీ సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు కొత్తూరు మహేష్, మాడూరి శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్ కుమార్, నాయకులు నలుమాచు రామకృష్ణ, గొల్లపల్లి శ్రావణ్ కుమార్, మంద నరసయ్య, మహమ్మద్ అజ్జు, కోమల రాజేశం, జహీర్, సిపల్లి గంగయ్య, లోక రాజేశ్వర్ రెడ్డి, బైరి కన్నయ్య, బిసవేని రాజశేఖర్ తదితరులున్నారు.



**వీణవంక:** వీణవంక మండల కేంద్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల శాఖ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్బంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండలంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**రామడుగు:**తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకొని మండల కేందంలో బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి జుపాక కరుణాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ మామిడి తిరుపతి, సర్పంచ్ ఎండి.మోయిజ్, గంట్ల రవీందర్ రెడ్డి, గునుకొండ అశోక్, బండారి ప్రవీణ్, జాడి లక్ష్మణ్, గుడ్ల శేఖర్, మాజీ సర్పంచులు చాడ శేఖర్ రెడ్డి, జూపాక మునిందర్, ఒంటెల అమర్ రెడ్డి, చాడ ప్రభాకర్ రెడ్డి, పంజాల జగన్ మోహన్ గౌడ్, ఊకంటి చంద్ర రెడ్డి, జవ్వాది శేఖర్, చిలుముల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ ఎడవల్లి పాపిరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.



**జగిత్యాల :**జగిత్యాల జిల్లా కేంద్రంలో కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ రమణ, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అదినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టవర్ వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే భక్త మార్కండేయ, కోదండ రామాలయం, హనుమాన్ ఆలయాల్లో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డితో కలిసి దావ వసంత వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్తికేయ, రాయికల్ మున్సిపల్ చైర్మన్ రవీందర్, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు, కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, పవిత్ర శివకేసరి బాబు, కోరుకంటి రాము, హరీష్, ఆనంద రావు, గంగాధర్, వొల్లెం మల్లేశం తదితరులు ఉన్నారు.




**మల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ చిట్యాల లక్ష్మ ణ్,సీనియర్ నాయకులు డీలర్ మల్లయ్య,రామ్ రెడ్డి ,భూమారెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ కదుర్క నరసయ్య. వైస్ చైర్మన్ శరత్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు లింగస్వామి, నాయకులు బైరి రవికుమార్, దశ రెడ్డి నగేష్, నరేష్ వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.



**ధర్మపురి :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను మంగళవారం జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు జరిపించారు.డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల,పట్టణ కన్వీనర్లు అయ్యోరి రాజేష్,బండారి రంజిత్,నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



**రాయికల్ :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వీట్లు పంచి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల ,పట్టణ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలగేటి అనిల్ కుమార్, రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవిందర్ ,పార్టీ మండల ,పట్టణ



కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, మండల , పట్టణ ప్రధాన కార్యదర్శిలు రత్నాకర్ రావు ,మహేష్ గౌడ్ ,మాజీ ప్రజాప్రతి నిధులు,మండల,పట్టణ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**ముత్తారం :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) 72వ జన్మదిన వేడుకలు మంగళవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట బస్టాండ్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ,సర్పంచ్ అత్తె చంద్రమౌళి,మాజీ వైస్ ఎంపీపీ సర్పంచ్ సూదాటి రవీందర్ రావు, సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య,సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు నూనె కుమార్ తోపాటు బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమక్షంలో కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**రామగిరి:**తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను రామగిరి మండలం సెంటినరీ కాలనీలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, మంథని నియోజకవర్గ ఇంచార్జీ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కాపుర బోయిన భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాణాసంచాలు కాల్చి, కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో వేడుకలు జరిపారు.బీఆర్ఎస్ నాయకులు,పూదరి సత్యనారాయణ గౌడ్, మేదరబోయిన కుమార్ యాదవ్,నాగేలి సాంబయ్య, పుల్లెల కిరణ్, జోవహర్, మాజీ జడ్పీటీసీ శారద,మాజీ వైస్ ఎంపీపీ కాపురాబోయిన శ్రీదేవి, మండల అధ్యక్షురాలు ఆశా కుమారి, అరుణ, అశ్విని, స్వాతి, అర్చన,వాణి, శంకరమ్మ,ఉదయ్, ఇబ్రహీం, శ్రీనివాస్ రెడ్డి, రాజన్న, ప్రశాంత్, సదానందం, మని, అశోక్, బోకూరి పోశం,అసం తిరుపతి, ఆరు యాదవ్, గోపాల్, సంతోష్, గండి శ్రీనివాస్, గిటుకు శ్రీనివాస్, రొడ్డ శ్రీనివాస్, శ్రీకాంత్, మగబుల్,కాట అనిల్, సుదీర్, రాజేష్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**పెద్దపల్లి :** పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహా నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మ దినాన్ని పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గం గోదావరిఖని ప్రధాన చౌరస్తా లో మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్‌నాయకులు మాదాసి రామ్మూర్తి వడ్డేపల్లి శంకర్ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహీద్ పాషా, మాజీ కో ఆప్షన్ తస్లీమ్ భాను, మాజీ కార్పొరేటర్లు బొబ్బిలి సతీష్, ఐత శివకుమార్, బక్కి కిషన్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, కొండా సురేష్, పోయిల రవి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రామస్వామి, మెరుగు చంద్రమౌళి, చొప్పరి శ్రీనివాస్, పోలాడి శ్రీనివాసరావు, పర్స స్వాతి, కడమల్ల శ్రీహరి, నడిపెల్లి సాయి, శ్రవణ్, బొట్ల పోషం, కృష్ణస్వామి, రోడ్డ సంపత్, రంగు దుర్గ ప్రసాద్, సిగిరి రాము, సురేందర్, దిగువ యాదగిరి, మామిడాల రాము, రుద్రారపులక్ష్మి , రాజమ్మ,సుమతి, అనిల్, యుగేందర్, శ్యామ్,కందుగుల రాజు, చత్రియ కమలాస్, సాయి, శివానందం,తదితరులు పాల్గొన్నారు.




**ఎల్లారెడ్డిపేట:**మలిదశ తెలంగాణ ఉద్యమపలితమే తెలంగాణ ఆవిర్భవించిందని ఎల్లారెడ్డిపేట మాజి జడ్పీటీసీ చీటిలక్ష్మ ణ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ అద్యక్షులు కేసీఆర్ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అద్వర్యంలో కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వేడుకలు ఘనంగా జరిపారు.కార్యక్రమంలో చీటిలక్ష్మ ణ్ రావు,కొండ రమేష్‌గౌడ్, పాశందేవిరె డ్డి, అందెసుభాష్,ఆకులమురళీమోహన్‌గౌడ్,జబ్బార్ కార్యకర్తలు పాల్గొన్నారు.



**వీర్నపల్లి:**మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడకలను బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడలి వద్ద బిఆర్ఎస్ శ్రేణులు కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలపుతూ కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, బంజారా సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సురేష్ నాయక్, మండల సర్పంచ్ ఫోరంల అధ్యక్షులు సామల్ల దేవరాజు, మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు దేవరాజు, నాయకులు నాగరాజు, దర్శనాల రామస్వామి, భాస్కర్, భగవంతం, తిరుపతి, పిట్ల లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.



**కరీంనగర్‌టౌన్:**కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్లహరిశంకర్ ఆద్వ ర్యంలో జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో సంబరాలను నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి స్థానికులకు బాటసారు లకు పూలమొక్కలతో పాటు మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కార్పోరేటర్ గుగ్గిళ్ల జయశ్రీ, శ్రీనివాస్, మాజీ కార్పోరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు, డివిజన్ ఇంచార్జిలు, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సానుకూల దృక్పథంతో పరీక్షలు రాయాలి



ప్రజాపక్షం / జన్నారం : పదవ తరగతి విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా సానుకూల దృక్పథంతో పరీక్షలు రాయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ సూచించారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్ట్రెస్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించారు. పరీక్షల సమయంలో సరైన నిద్ర, పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు యోగా, మెడిటేషన్ ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. ఫలితాలు ఏ విధంగా వచ్చినా ధైర్యంగా ఎదుర్కోవాలని పేర్కొన్నారు. అనంతరం గిరిజన ఆశ్రమ పాఠశాల స్టోర్ రూమ్, భోజనశాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయులు రామన్న, శివరాజం, హెల్త్ సూపర్ వైజర్ జంగమ్మ, ఎంఎల్ హెచ్ పి పల్లవి, హెల్త్ అసిస్టెంట్ లు కొల్లూరి కమలాకర్, ఎండి రషీద్ ఖాన్, సుభద్ర, వార్డెన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

## మున్సిపల్ కమిషనర్ రాజలింగు

ప్రజాపక్షం / మందమర్రి : మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ఆదేశించారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు మేదరి బస్తీలో మంగళవారం ఆయన పర్యటించారు. అక్కడ జరుగుతున్న సిసి డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేశారు. డ్రైనేజీ వ్యవస్థ పూర్తి కావడంతో వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తొలగి పారిశుద్ధ్యం మెరుగుపడుతుందని, రోడ్డు నిర్మాణంతో స్థానికులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుమతి, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కాగజ్‌నగర్ మున్సిపల్ ఎన్నిక

## వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించిన కలెక్టర్ కె.హరిత

ప్రజాపక్షం / కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హరిత తెలిపారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి వెబ్ కాస్టింగ్ ద్వారా ఆమె ఈ ఎన్నికను పర్యవేక్షించారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నిక ప్రక్రియ అంతా సజావుగా సాగిందని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

# పూరి గుడిసె నుండి పురపాలిక వరకూ..

## ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు

ప్రజాపక్షం/నిజాంసాగర్ : జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో ఆసక్తికర విషయాలు చోటు చేసుకున్నాయి. బిచ్కుంద మొదటి వార్డు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి నిరుపేద దళిత కుటుంబానికి చెందిన గోనె హన్మవ్వ గెలుపు, రాష్ట్ర రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. గత 40 సంవత్సరాలుగా బిచ్కుంద కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన సీనియర్ కార్యకర్త గోనె గంగారాం ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు మృతుని భార్య గోనె హన్మవ్వకు బీఫారం ఇచ్చి ఎన్నికల్లో నిలబెట్టారు. కనీసం నామినేషన్‌కు డబ్బులు లేని హన్మవ్వను



అన్ని రకాలుగా ఆదుకుంటూ గోనె హన్మవ్వ ను గెలిపించారు. నిఖార్సైన కార్యకర్తలను నిరుపేదని గుండెల్లో పెట్టుకుని చేతి గుర్తుపై ఓట్ వేసి గెలిపించిన బిచ్కుంద ఓటర్లకు ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు ధన్యవాదాలు తెలిపారు.

# ఇంటి దొంగల వల్లే కాంగ్రెస్‌కు నష్టం

## జిల్లా నాయకుడు కుర్సేగా శోభన్ ఆగ్రహం

ప్రజాపక్షం / తిర్యాణి, ఆసిఫాబాద్ : మున్సిపల్ ఎన్నికల వేళ సొంత పార్టీకి నష్టం చేకూర్చేలా వ్యవహరించిన నాయకుల తీరుపై కాంగ్రెస్ జిల్లా నాయకుడు కుర్సేగా శోభన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కొమురం భీమ్ చౌరస్తాలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిర్యాని, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కాంగ్రెస్ కు దక్కకుండా కొందరు సొంత పార్టీ నాయకులే ఇతర పార్టీలకు మద్దతు ఇవ్వడం సిగ్గుచేటని విమర్శించారు. వ్యక్తిగత లాభాల కోసం పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే వారు తక్షణమే స్వచ్ఛందంగా తప్పుకోవాలని హెచ్చరించారు. ఇలాంటి వారిని రానున్న రోజుల్లో



ప్రజలే నిలదీస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీర శ్యాం నాయక్, నైతం రామచందర్ కు మద్దతుగా కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూన సురేష్, తట్ల ఎల్లయ్య, బొల్లం మల్లేష్, రాజు, కనుకుట్ల సత్యం, మంగి చిన్ను, కోటనాక గణపతి, దుర్గా రవి, ఆత్రం దౌలత్రావు, మంద మల్లేష్, మంద శ్రీనివాస్, బుర్ర రమేష్, మంగ రాజయ్య, భోగి, బోదుకుంట్ల లచ్చన్న, రాజేష్, నల్లూరి రాజేష్, కొమరం నవీన్, శంకర్, కిరణ్, మానేష్, తెలంగారావు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తప్పదు

## ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ

ప్రజాపక్షం / మందమర్రి : సింగరేణి కార్మికుల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆ సంఘం మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ హెచ్చరించారు. మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని సంఘ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడేళ్లుగా కార్మికులకు సిఎంపిఎఫ్ చిట్టీలు ఇవ్వకపోవడం వల్ల తమ లెక్కలు తెలియక కార్మికులు అయోమయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ యాప్ సక్రమంగా పనిచేయడం లేదని, వెంటనే పాత విధానంలో చిట్టీలు అందజేయాలని డిమాండ్ చేశారు. క్వార్టర్లలో వైరింగ్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, కేకే 5 గని వద్ద దుమ్ము నివారణకు వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. గనుల్లో పనిచేసే కార్మికులకు అవసరమైన కోల్ డ్రిల్ రాడ్స్, బిట్స్ తో పాటు నాణ్యమైన షూస్,




సాక్సులు, వేసవి దృష్ట్యా వాటర్ బాటిళ్లు అందించాలన్నారు. కార్మికుల శ్రమతోనే బొగ్గు ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ యాజమాన్యం కనీస సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన రూ. 51 వేల కోట్ల బకాయిలను వసూలు చేసి సంస్థ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, నాయకులు తిరుపతి, సుదర్శన్ రెడ్డి, సివి రమణ, ఇగ్గేటి రాజేశ్వరరావు, దినేష్, యాదవ్, సిపిఐ నాయకులు బండారి రాజేశం, పిట్ కార్యదర్శులు శర్మ, సంజీవ్ కుమార్, జట్టి రాజేందర్ పాల్గొన్నారు.

# జీరో పెండింగ్ లక్ష్యంతో సిఎంపిఎఫ్ సేవలు

ప్రజాపక్షం / మందమర్రి : సింగరేణి ఉద్యోగులకు సీఎంపీఎఫ్, పెన్షన్ సేవలను ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా అందిస్తామని రీజినల్ కమిషనర్ 01 హరి పచౌరి, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ తెలిపారు. మంచిర్యాల జిల్లా మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ లక్ష్యంతో పెన్షన్ క్లెయిమ్ లను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం అన్ని లావాదేవీలు సికెర్ పోర్టల్ ద్వారానే నిర్వహిస్తున్నామని, పెన్షన్ క్లెయిమ్ ల వేగవంతం కోసం 'ప్రయాస్' విధానాన్ని ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఉద్యోగులు నేరుగా సేవలు పొందేలా పారదర్శక వ్యవస్థను అమలు చేస్తున్నామని తెలి



పారు. ఈ సందర్భంగా 118 రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ల సెటిల్మెంట్ కాపీలను అధికారులకు అందజేశారు. అలాగే 2023 నుంచి పెండింగ్‌లో ఉన్న తిరుపతి అనే కాంట్రాక్ట్ ఉద్యోగి పిఎఫ్, పెన్షన్ సమస్యను తక్షణమే పరిష్కరించి అతని ఖాతాలో నగదు జమ చేశారు.పదవీ విరమణ చేయనున్న హరి పచౌరిని అధికారులు, కార్మిక సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.

# మద్యం సేవించి.. వాహనాలు నడిపితే జైలుకే

ప్రజాపక్షం/నిజాంసాగర్ : మద్యం సేవించి ఎవరైనా వాహనాలు నడిపితే జైలు శిక్ష ఖాయమని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపిన నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామానికి చెందిన గున్కుల సాయిలుకు కోర్టు 4 కేసులకు గాను 15 రోజులు జైలు శిక్షతో పాటు రూ 5000ల జరిమానా, బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నీరుడి రాములుకు 15 రోజుల పాటు జైలుశిక్ష, 5000ల రూపాయల జరిమానా ఆరేపల్లికి చెందిన చాకలి విజయ్‌కుమార్‌కు 15 రోజుల జైలుశిక్ష, రూ 5000ల జరిమానా విధించడం జరిగిందని ఎస్సై పేర్కొన్నారు.

# వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు

ప్రజాపక్షం/నిజాంసాగర్ : నిజాంసాగర్ మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు మంగళవారం అచ్చంపేట రైతు వేదిక భవనంలో ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ శివకృష్ణ తెలిపారు. ఈ శిక్షణ తరగతులు మంగళవారం నుండి ఈనెల 20వ తేదీ వరకు 5 రోజుల పాటు శిక్షణ తరగతులు జరుగుతాయని, శిక్షణ తరగతులలో గ్రామపంచాయతీ అధికారులు, పంచాయతీ పాలకవర్గం నిర్వహించే బాధ్యతలు, విధులు, పంచాయతీలకు వచ్చే నిధుల గురించి తర్వాత వాటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో గ్రామపంచాయతీ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర, పంచాయతీరాజ్ చట్టం 2018 పై అవగాహన ఉంటుందన్నారు. పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో జరుగుతుందని, శిక్షణ కాలం పూర్తి అయిన తర్వాత ప్రతి ఒక్క వార్డు సభ్యుడు శిక్షణలో సర్టిఫికెట్ అందజేస్తామని ఎంపీడీఓ శివకృష్ణ తెలిపారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో పాటు వార్డు సభ్యులు, అచ్చంపేట గ్రామ ఉపసర్పంచ తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్‌లో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

## జిల్లా ఎస్‌పి నితిక పంత్

ప్రజాపక్షం / కాగజ్‌నగర్ : కాగజ్ నగర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పట్టణంలో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్‌పి నితిక పంత్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ముగ్గురి కంటే ఎక్కువ మంది వ్యక్తులు పబ్లిక్ లేదా ప్రైవేట్ ప్రదేశాల్లో గుంపులుగా చేరకూడదని ఆదేశించారు. రహదారులు, ఫుట్‌పాత్‌లపై ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే చర్యలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని ఎస్‌పి వెల్లడించారు

# నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాపక్షం/రామగిరి : కల్వచర్ల గ్రామంలో మంగళవారం హెల్పింగ్ హాండ్స్ కమాన్ పూర్ వారి సహకారంతో లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కమాన్‌పూర్ మండలంలో మొత్తం 200 నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేయగా,అందులో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ విజ్ఞప్తి మేరకు 10 కిట్లు వారు ఇవ్వగా వారిని క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ చేతుల మీదుగా కల్వచర్ల లో లబ్ధిదారులకు అందజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తాం అని ,విజ్ఞప్తి చేయగానే స్పందించి పదికిట్లు ఇచ్చిన హెల్పింగ్ హాండ్స్ టీం వారికి ధన్యవాదాలు తెలిపారు.అలాగే లబ్ధిదారులు హెల్పింగ్ హాండ్స్ లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్,ఒరే సదయ్య,మేకల ఓదెలు,వార్డు సభ్యులు గోనె రాము, శ్రీకాంత్ ,హరీష్,సరోజన,గణేష్ ,కొమురయ్య,వెంకన్న, క్లబ్ సభ్యులు,గ్రామ పెద్దలు,స్థానికులు పాల్గొన్నారు.

# గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జెండాచౌరస్తా లేబర్ అడ్డ వద్ద అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించబడింది. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అమావాస్య అన్న ప్రసాద కార్యక్రమంలో భాగంగా మంగళవారం 32వ మాసాన్ని పురస్కరించుకుని.దాతలు సప్తవర్ణం ఫ్లెక్సీ ప్రింటింగ్.వోల్లాల సుమలత ప్రసాద్ కుటుంబ సభ్యుల కోరిక మేరకు నిర్వహించారు. గత 31నెలల నుండి దాతల సహకారంతో విజయవంతంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతుందని వ్యవస్థాపక అధ్యక్షులు కాసనగొట్టు వినయ్ తెలిపారు.సభ్యులు పైడానరేందర్,తోడుపునూరి వెంకటేశం,ముస్త్యాల ప్రదీప్, ఆంజనేయులు, గురుచరణం పాల్గొన్నారు.

## క్రీడాకారులను.. అభినందించిన అధికారులు



**ప్రజాపక్షం/బాల్కొండ :** 14న నిర్వహించిన జిల్లాస్థాయి సిఎం కప్ జిల్లాస్థాయి పోటీలలో బాల్కొండ విద్యార్థులు అత్యంత క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచినందుకు వారిని ఎంపీడీఓ విజయభాస్కర్‌రెడ్డి, ఎంఈఓ బట్టు రాజేశ్వర్, సూపరింటెండెంట్ రమణ, క్రీడల అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్, కేజీబీవీ ప్రత్యేకాధికారిని భవాని అభినందించారు. జిల్లాస్థాయిలో మండల పేరు ప్రఖ్యాతలు నిలిపినందుకు గర్వంగా ఉందన్నారు. ఈనెల 19 నుంచి 23 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించే రాష్ట్రస్థాయిలో మంచి క్రీడా కౌశలాన్ని నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్‌కుమార్, చందన, శోభ సింధూజ, గణేష్, రాధిక, స్వర్ణలత, సుజాత పాల్గొన్నారు.

## ఎడపల్లిలో కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం, బిఆరెస్ అధినేత కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను మండల బిఆరెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని మంగళ్‌పహాడ్ చౌరస్తాలో, జాన్కంపేట్ గ్రామంలో బిఆరెస్ నా యకులు, బిఆరెస్ మండల అధ్యక్షుడు శ్రీరాం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ సాధకుడు, ఆపర భగీరథుడు మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా జరుపుకున్నామన్నారు. ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు షేక్ జావీద్ బాబా, దశరథ్, సురేష్ గౌడ్, సాధిక్, హైమద్ ఖాన్, వడ్డేపల్లి శ్రీనివాస్, నాగరాజ్, గుంజరి రెడ్డి, మజీద్, అజయ్ గౌడ్, గంగ ప్రసాద్, రాంబాబు, నయిమ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**భీమ్‌గల్ :** రాష్ట్ర అభివృద్ధికిదిశానిర్ధేశం చేసిన మాజీ సిఎం కేసీఆర్ జన్మదినాన్నిపట్టణంలో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు అందజేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేసిన ఉద్యమం, చూపిన పట్టుదల, నాయకత్వం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, రైతు సంక్షేమం మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రజల జీవితాలలో కీలక మార్పులు తీసుకొచ్చాయన్నారు. ఆయన చూపిన అభివృద్ధి మార్గంలో రాష్ట్రం మరింత ముందుకు సాగాలని మళ్లీ కేసీఆర్ అధికా రంలోకి రావలని కోరారు. పార్టీ మండల అధ్యక్షులు దొన్కంటి నర్సయ్య, మాజీ ఎం పీపీ, జడ్పీటీసీ ఆర్మూర్ మహేష్, చౌట్‌పల్లి రవి, ఉపాధి నర్సయ్య, నీలం గంగాధర్, శర్మ నాయక్, బోర్ లింగం, శెవ్వ అశోక్, తుక్కాజీనాయక్, గోపి పాల్గొన్నారు.

## మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడంలో ఫలించిన ధర్మపురి సంజయ్

### హిందూ ముస్లిం భాయ్‌భాయ్ నినాదం

### ధర్మపురి సంజయ్‌కు శుభాకాంక్షల వెల్లువ



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడంలో ధర్మపురి సంజయ్ వ్యూహం ఫలించిందని చెప్పాలి. మున్సిపల్ ఎన్నికల్లో, మేయర్ ఎన్నికల్లో వ్యూహాత్మకంగా చాలా బాగా పని చేసిందని ధర్మపురి సంజయ్‌కు శుభాకాంక్షల వెల్లువ ప్రారంభమైంది. ఇది కేవలం ఒక నినాదం మాత్రమే కాదు, నిజామాబాద్ వంటి సున్నితమైన రాజకీయ వాతావరణమున్న నగరంలో ఒక బలమైన రాజకీయ అస్త్రంగా మారింది. మైనార్టీ ఓట్ల ఏకీకరణ నగరంలో దాదాపు 40 శాతంకు పైగా మైనార్టీ ఓట్లున్నాయి. గతంలో ఈ ఓట్లు బీఆర్‌ఎస్, ఎంఐఎం మధ్య చీలిపోయేవి. ఈ విషయాన్ని ముందుగా గమనించి రాజకీయ చతురతతో ధర్మపురి సంజయ్ 'భాయ్ భాయ్' నినాదంతో కాంగ్రెస్ అందరిని కలుపుకుపోయే పార్టీ అనే నమ్మకాన్ని కలిగించారు. దీంతో ముస్లిం ఓటర్లు భారీగా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని చెప్పాలి. బీజేపీ 'పోలరైజేషన్'కు విరుగుడు బీజేపీ అభ్యర్థులు, నాయకులు హిందుత్వ అజెండాతో ఓట్లను సమీకరించే ప్రయత్నం చేసినప్పుడు, దానికి ప్రతిగా సంజయ్ సామరస్య పూర్వక రాజకీయాలను తెరపైకి తెచ్చారు. ఈ నినాదంతో హిందూ ఓటర్లలోని సెక్యులర్ వర్గాలు, మైనార్టీలు కాంగ్రెస్ గొడుగు కిందకు చేరారు. ఇది విభజన రాజకీయాల కంటే అభివృద్ధి, ఐక్యత ముఖ్యమనే సందేశాన్ని ప్రజల్లోకి పంపింది. ఎంఐఎంతో దోస్తికి పునాది మేయర్ పీఠం దక్కించుకోవడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ లేని సమయంలో, ఎంఐఎం మద్దతు తప్పనిసరి అయింది. ఎన్నికల స్టంట్‌లో భాగంగా ఒకానొక సమయంలో రాష్ట్రం అధిష్టానంలో ఒకరిద్దరు పెద్దలు సైతం ఎంఐఎం మతతత్వ పార్టీ అంటూ మాట్లాడిన సంజయ్ ముందు నుంచే బాయ్ బాయ్ నినాదం సాగడంతో నిజామాబాద్‌లో ఎన్నికల తర్వాత ఎంఐఎంతో చేతులు కలపటడం రాజకీయంగా పెద్ద విమర్శలకు తావివ్వకుండా సులభమైందని జిల్లా ప్రజలు సంజయ్ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. డి.శ్రీనివాస్(డిఎస్) వారసత్వ కొనసాగింపు ఆయన తండ్రి డి.శ్రీనివాస్ సైతం నిజామాబాద్‌లో అన్ని వర్గాలను కలుపుకుపోయే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు సంజయ్ అదే పంథాను అనుసరించడంతో పాత తరం ఓటర్లు కూడా ఆయనను అనుసరించారు. పార్టీని ఆదరించారు. మేయర్‌గా ఉమారాణి, డిప్యూటీ మేయర్‌గా సల్మా తహసీన్ గెలవటంతో ధర్మపురి సంజయ్ వ్యూహంపై మరోసారి చర్చ జిల్లాలో కొనసాగింది. మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలు పూర్తిస్థాయిలో సంజయ్‌కు అప్పగించి ఉంటే మ్యాజిక్ ఫిగర్ కాంగ్రెస్‌కు దక్కి అవకాశాలుండేవని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## నిర్మల్ కవి డా.బి.వెంకట్‌కు జాతీయ పురస్కారం..



**ప్రజాపక్షం/నిర్మల్ కలెక్టరేట్ :** ప్రముఖ పద్యకవి,మల్లినాథసూరి కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బి.వెంకట్‌కు జాతీయ స్థాయిలో "శ్రీకృష్ణదేవరాయ సేవారత్న" పురస్కారానికి ఎంపికయ్యారు.సాహిత్య,సామాజిక,ఆధ్యాత్మిక రంగాల్లో ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేశారు.వైఎస్ఆర్ కడప జిల్లా బ్రహ్మంగారి మఠం వద్ద రాయల భవన విజయం సాహిత్య వేదిక,శ్రీకృష్ణదేవరాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాయల జయంతి ఉత్సవాల్లో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామి,ఇతర ప్రముఖుల చేతు మీదుగా ఈ సన్మానం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనానికి వెంకట్ అధ్యక్షత వహించి,రాయల సాహిత్య వైభవంపై తన పద్యాలతో అలరించారు.వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కవులు,ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని వెంకట్‌ను అభినందించారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించిన డిగ్రీ విద్యార్థులు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రం లోని నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలను మంగళవారం సందర్శించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్ తెలిపారు.జంతుశాస్త్ర విభాగం అధిపతి ఏ నరేందర్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సివి శారద,డాక్టర్లు వి.శ్రీనివాస్,అనిల్ జోషేప్,మనోజ్ కుమార్(అనాటమీ విభాగం)బృందం విద్యార్థులకు మానవ శరీర అంతర్నిర్మాణం గురించి కూలంకషంగా వివరించారు.మానవ శరీరంలోని అన్ని విభాగాల గురించి,వాటి పనితీరును వైద్యులు విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు.అధికంగా కొన్ని రకాల మందులు వాడితే శరీరంలోని భాగాలు ఎలా చెడిపోతాయోనని విద్యార్థులకు వైద్యులు తెలిపారు.వ్యాధులు వచ్చినప్పుడు ఏ మందులు వాడితే పూర్తిగా నేయమవుతుందో విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ యు.గంగాధర్,అర్గుల నరేందర్,నుస్రత్,ఏవి రెడ్డి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులు చదివి రాణించాలి

### సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఉన్నత చదువులు చదువుతూ విద్యార్థులు తమ లక్ష్యం వైపు అడుగులు వేస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఠాణాకలాన్ సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ రవి లు పాల్గొని, మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాలలో ఉండే క్రమ శిక్షణ జీవితంలో కూడా అలవర్చుకొని దేశానికి మార్గదర్శనం కావాలని సూచించారు. తాము సైతం ఇదే పాఠశాలలో చదివి ఉన్నత స్థానంలో నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## శివాజీ విగ్రహం ఆవిష్కరణకు సిద్ధం

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** మండల కేంద్రానికి చెందిన యువకులు,ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నటువంటి చత్రపతి శివాజీ విగ్రహ కల గురువారం ఆవిష్కృతం కానుంది.గత కొంతకాలంగా స్థల సేకరణకు ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రామ యువకులు ఎట్టకేలకు అడెల్లి,స్వర్ణ రహదారి కి మధ్యన అత్యాధునిక అంగులతో,రంగులతో,విద్యుత్ ఏర్పాటు చేశారు.అలాగే మండలంలోని బీరవెల్లి,చించోలి ఎం, గ్రామాల్లోనూ ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని ఘనంగా ఆవిష్కరించనున్నారు.

## బంగారు గొలుసు అప్పగింత

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ డిపోకు చెందిన లహరి బస్సులో విజయవాడలో బస్సెక్కి సికింద్రాబాద్‌లో లాకెట్ బంగారు గొలుసు పోగొట్టుకొని దిగిపోయారు.నిర్మల్ డిపోకు బస్ చేరుకోగానే బస్సును తనికి చేయగ అందులో 13 గ్రాముల బంగారు.చైన్ లభ్యమయింది.ప్రయాణికులకు ఫోన్ చేసి నిర్మల్ డిపోకు పిలిపించి డిపోమేనేజర్ కే.పండరి ఆ బంగారు గొలుసు అప్పగించడం జరిగింది.నిజాయితీ తో బంగారు గొలుసు అప్పగించిన సర్వీస్ డ్రైవర్లు టి.రవీందర్,అర్షద్‌లను డిపోమేనేజర్ పలువురు అభినందించారు. ఆఫీస్ సూపరిండెంట్ సంతోష్,డిపో క్యాషియర్ ఎన్.ఆర్.శేఖర్,విజిలెన్స్ సెక్యూరిటీ అధికారి విజయ్ ఉన్నారు.

## రెండోసారి వాయిదా..

## తదుపరి నిర్ణయం ఎన్నికల కమిషన్‌దే..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ వరుసగా రెండో రోజు కూడా వాయిదా పడింది.నిన్న కోరం లేక వాయిదా పడిన ఈ ఎన్నికలు,నేడు కూడా అదే పరిస్థితి తలెత్తడంతో నిర్వహించడం సాధ్యపడలేదు.ఈ పరిణామాలపై మున్సిపల్ ప్రత్యేక అధికారి జీవరత్నం కీలక ప్రకటన చేశారు.

**ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు:** ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ నిర్ణీత సంఖ్యలో సభ్యులు హాజరుకాకపోవడంతో ప్రక్రియ స్తంభించిపోయింది.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ జీవరత్నం మాట్లాడుతూ..వరుసగా రెండో రోజు కూడా ఎన్నిక వాయిదా పడిన విషయాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.తదుపరి ఎన్నికల నిర్వహణ ఎప్పుడు ఉండాలి..?ఏ ప్రాతిపదికన జరగాలి..?అనే అంశాలపై ఎన్నికల కమిషన్ ఇచ్చే ఆదేశాల మేరకే ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.

### బలమైన బందోబస్తు మధ్య వాయిదా..

జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల పర్యవేక్షణలో భారీ భద్రత ఏర్పాటు చేసినప్పటికీ,రాజకీయ సమీకరణాల నేపథ్యంలో సభ్యుల గైర్హాజరీతో ఎన్నిక వాయిదా పడటం స్థానికంగా చర్చనీయాంశమైంది.తదుపరి నోటిఫికేషన్ వచ్చే వరకు ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయినట్లేనని అధికారులు పేర్కొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నేరడిగొండ :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినన్ని నెరడిగొండ మండల కేంద్రంలో అనిల్ జాదవ్,యువసేన ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా యువసేన ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం మండల వ్యాప్తంగా పలు సామాజిక కార్యక్రమం మండల వ్యాప్తంగా పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు.మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్,సర్పంచులు రవీందర్ రెడ్డి,శ్రీకాంత్,విజయ్,శివారెడ్డి,నానక్ సింగ్,జహీర్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జెన్‌కో కార్మిక అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/రామగుండం :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు ఎస్.సి., ఎస్.టి. ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ డైరీ2026లను జెన్‌కో రామగుండం బిథర్మల్ విద్యుత్తు కేంద్రం పరిపాలన భవనంలో బిథర్మల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ దాసరి శంకరయ్య మంగళవారం ఆవిష్కరించారు. అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మామిడి మల్లేశం, స్థానిక అధ్యక్ష, కార్యదర్శులు దండగట్ల శ్రీనివాస్, జాగతి శ్రీకాంత్‌కుమార్, దావు మురళీమోహన్, ఆర్.ఉప్పల్ రావు, రవికుమార్, పవన్‌కుమార్, దావు రవిలు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పరిశీలించిన సర్పంచ్

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బామ్లా నాయక్‌తండా గ్రామంలో చేపడ్తున్న ఉపాధి హామీ పథకం పనులను సర్పంచి అఖిల అంజినాయక్ మంగళవారం పరిశీలించారు. గ్రామ శివారులో జరుగుతున్న పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. కూలీల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పని స్థలాల్లో తగిన జాగ్రత్తలు పాటించాలని పలు సూచనలు చేశారు. ఉపాధి హామీ పనులతో గ్రామాభివృద్ధి జరగడంతోపాటు కూలీలకు ఉపాధి లభిస్తున్నదని సర్పంచి తెలిపారు.

## అనాథ శవం దహన సంస్కారాలకు ఆర్థిక చేయూత

ప్రజాపక్షం/చొప్పదండి: చొప్పదండి పట్టణానికి చెందిన అనాథ వ్యక్తి విశ్వనాథ్ మంగళవారం మృతి చెందాడు. ఆయన దహన సంస్కారాల ఖర్చులకు సింహాచలం ప్రభాకర్, కొట్టె చందు, కౌన్సిలర్ జిట్ట మంగ కుమార్, బొడిగె వెంకన్న, రాజు, రుచి టిఫిన్స్, గుండేటి శ్రీను, అభిర్ అలీ, తన్ఫిక్ చికెన్, తసీన్ ఫ్లవర్‌లు ఆర్థిక సహాయం అందజేశారు. నలబై ఏళ్ల క్రితం అనాథగా పట్టణానికి వచ్చిన విశ్వనాథ్ స్థానిక వతన్ హోటల్‌లో చాలాకాలం పనిచేశాడు. రహీమ్ అనే వ్యక్తికి రైలులో దొరికిన విశ్వనాథ్ ఆలనాపాలన ఆయనే చూశాడు. ఆయన మరణించిన తర్వాత హోటల్ యజమాని ఆబిద్ అలీ ఆలనాపాలన చూసుకున్నాడు. రోడ్డు వెడల్పులో హోటల్ మూతపడింది. ఎవరో ఒకరు ఇచ్చిన ఆహారంతో బతుకువెళ్లదీశాడు. మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. హిందూ పద్ధతిలో దహన సంస్కారాలు చేయడానికి ఆర్థిక చేయూత అందించిన దాతలను పలువురు అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాపక్షం/శంకరపట్నం: మండల పరిధిలోని ఆముదాలపల్లి సబ్‌స్టేషన్ లో కొత్త బ్రేకర్ 11 కేవి ఎరక్షన్ దృష్ట్యా విద్యుత్ సరఫరా 11 నుండి 2 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు ఆముదాలపల్లి ఎ.ఇ యస్. రఘు తెలిపారు.ఆముదాలపల్లి సబ్‌స్టేషన్ పరిదిలోని గ్రామాలు ఆముదాలపల్లి, మెట్‌పల్లి,రాజాపూర్ గ్రామాల వ్యవసాయ వినియోగదారులు,గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

## కన్నుల పండువగా సోమేశ్వర రథోత్సవం

ప్రజాపక్షం /మల్లాపూర్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందిన మండల కేంద్రంలోని శ్రీ కనక సోమేశ్వర ఆలయంలో మహాశివరాత్రినీ పురస్కరించుకొని సోమవారం రాత్రి శ్రీ కనక సోమేశ్వర స్వామి రథోత్సవాన్ని కన్నుల పండువగ నిర్వహించారు. అంతకు ముందు వేదమంత్రోత్సవాలతో రథోత్సవానికి ప్రత్యేక పూజలు జరిపించి స్వామివారిని రథోత్సవం చేపట్టగా భక్తులు స్వామివారిని స్మరించుకొని పుణ్యతితులయ్యారు. రథోత్సవ సమయంలో వేలాది మంది భక్తుల శివనామ స్మరణతో ప్రాంగణమంతా మారుమోగింది. అదే విధంగా మంగళవారం గ్రామంలో జరిగిన ఉర్సు ఉత్సవాలు ముగిసాయి. హనుమాన్ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉత్సవాలలో గ్రామస్తులు చుట్టుపక్క గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కు ఘన సన్మానం

ప్రజాపక్షం/మల్లాపూర్ : మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన చిట్యాల లక్ష్మ ణ్ ను మీడియా అకాడమీ శిక్షణ తరగతుల బోధకుడు ముద్దం నరసింహ స్వామి, గ్రామస్తులు మంగళవారం ఘనంగా సన్మానించారు. రాజకీయాలకు అతీతంగా మల్లాపూర్ గ్రామాన్ని జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేల పాటుపడాలని ఆకాంక్షించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు శంకర్,రాజ్ కుమార్ ,లక్ష్మీ రాజం ,అరుణ్ ,తదితరులున్నారు.

## ఐఐటి జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో ఆల్ఫోర్స్ పర్సంటైల్ పంట




ప్రజాపక్షం/కొత్తపల్లి: ఐఐటి జేఈఈ మెయిన్ 2026 మొదటి విడత పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల చేశారు. ఈ ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభతో జాతీయ స్థాయిలో అద్భుత పర్సంటైల్ సాధించినట్లు చైర్మన్ వి.నరేందర్ రెడ్డి చెప్పారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సిహెచ్.లక్ష్మి హాసిని 99.94 పర్సంటైల్‌లో అగ్రస్థానంలో నిలువగా వి.శ్రేయాస్ రెడ్డి 99.83, కె.ధనుష్ 99.82, పటేల్ అక్షయ 99.74, బి.లిఖిత్ సాయి 99.6, ఎ.సత్య వర్ధన్ 99.6, జి.ఆశిష్ రెడ్డి 99.53, ఎన్.రత్నప్రకాష్ 99.38, బి.శ్రీహాన్ 99.27, యు.అభినవ్ చౌదరి 99.25, ఎల్ ప్రణయిని రెడ్డి 99.13, వి.సుహాని 99.11 సాధించారు. 99 పర్సంటైల్ 12 మంది విద్యార్థులు సాధించారని, 90 పర్సంటైల్ పైగా 113 మంది విద్యార్థులు సాధించడం విశేషం అన్నారు. రెండవ విడత ఫలితాలలోనూ అల్ఫోర్స్ విద్యార్థులు అఖండ విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, పర్యవేక్షణ, విద్యార్థుల నిరంతర కృషితో ఘన విజయం సాధించినట్లు పేర్కొన్నారు. రాబోయే ఐఐటి అడ్వాన్స్, నీట్ ఎంసెట్‌లోనూ అల్ఫోర్స్ చిన్నారులు అద్భుత ర్యాంకులు సాధిస్తారని స్పష్టం చేశారు. ఐఐటి జేఈఈ మెయిన్ ఫలితాలలో అద్భుత పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ విజయానికి సహకరించిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కెసిఆర్ అంటేనే తెలంగాణ ప్రజల గుండెచప్పుడు

ప్రజాపక్షం/గొల్లపల్లి : ఉద్యమ నేత తెలంగాణ ప్రదాత తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72 వ జన్మదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ,మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జలంధర్ మాట్లాడుతూ కెసిఆర్ ఇది కేవలం పేరు మాత్రమే కాదని , తెలంగాణ ప్రజల గుండె చప్పుడు అని నిరూపించిన బలమైన ఉద్యమ నేత అని అన్నారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం ,స్వయంపాలన లక్ష్యంగా ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమ నాయకుడు కెసిఆర్ అని పద్నాలుగేళ్ళ సుదీర్ఘ ఉద్యమానికి నాయకత్వం వహించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం 24 గంటల ఉచిత విద్యుత్ ,రైతు బంధు,రైతు భరోసా,మిషన్ భగీరథ,ఇంటింటికి నల్ల నీళ్లు ,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ,కొత్త జిల్లాలు ఏర్పాటు,రహదారులు,మెడికల్ కాలేజీలు,సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు . అనేక సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారా తెలంగాణ ను దేశానికే ఆదర్శంగా నిలిపిన దూర దృష్టి గల నాయకుడు కెసిఆర్ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు రథసారథి కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని అన్నారు .అనంతరం యూత్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కేసీఆర్ నాయకత్వంలో యువత చదువుతో పాటు రాజకీయాల్లోనూ ముందుకు వచ్చి సమాజ నిర్మాణం లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కెసిఆర్ తెలంగాణ అభివృద్ధికి రూపకర్త అని భవిష్యత్తులో కూడా ఆయన నాయకత్వమే రాష్ట్రానికి దిక్సూచి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్ ,మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య ,మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ,బొల్లం రమేష్ ,అశోక్ రావు ,బల భక్తుల కిషన్,నల్ల శ్యామ్ ,చెవుల రవీందర్ ,నేరెళ్ల గంగారెడ్డి ,సుమన్ గౌడ్,ఆ వారి చందు ,కలకోట సత్యం,సామల వీరస్వామి ,కూన రాజేందర్ ,దావుల రాకేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,యువకులు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## కోలాహలంగా ఎడ్ల బండ్ల పరుగు పోటీలు

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోత్తునూర్ గ్రామంలో గల ,శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఆలయ కమిటీ అధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్ల బండ్ల పరుగు పోటీలు కోలాహలంగా సాగాయి.పోటీలకు నలుమూలల నుంచి ఎడ్ల బండ్లతో 14 మంది వచ్చి పోటీలో పాల్గొనగా అత్యంత తీవ్ర ఉత్కంఠ భరితంగా పోటీలు సాగాయి .ఎడ్ల బండ్ల పోటీలను తిలకించేందుకు మండలం ,నలుమూలల నుంచే కాక చుట్టూ ప్రక్కల మండలాల నుంచి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు.ఎడ్లబండ్ల పోటీలో వెనుగుమట్ల కు ,చెందిన్ల నరేష్ గౌడ్ ఎద్దులు మొదటి స్థానంలో నిలువగా వారికి ఆకుల తిరుపతి ఇరవై వేల రూపాయలు బహుమతిగా అందించారు . రెండవ బహుమతి అగ్గిమల్లన్న స్వామి అగ్గిమల్ల వీరికి చిరుత ఉత్తరయ్య పది వేలురూపాయలు,మూడవ బహుమతి ఓడ్నాల మారుతి చిత్రకుంట వీరికి ఒరగంటి మల్లేష్ ఐదు వేల రూపాయలను విజేతలకు నగదు పురస్కారాలతో దాతలు అందజేశారు. సర్పంచ్ ఆకుల సుమన్ గౌడ్ ,పుట్టపాక సత్యం,బోనాల రత్నయ్య , పొన్నం స్వామిగౌడ్, ఓరగంటి మల్లేష్, మైధం తిరుపతి బోనాల లక్ష్మి కాంతం, గోళ్ళ శ్రీనివాస్,నర్సింగోజు లక్ష్మి కాంతం,గోళ్ళశేఖర్, మల్లేశం పాల్గొన్నారు.

## కన్నుల పండువగా దుబ్బ రాజేశ్వర స్వామి వారి రథోత్సవం

ప్రజాపక్షం / సారంగాపూర్ : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పెంబట్ల కోనాపూర్ గ్రామం నందు ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం స్వామివారి రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. రథంపైన రంగు రంగుపూలతో అలంకరించి, స్వామివారి రథం పై మంత్రోచ్చరణల నడుమ శివసత్తుల ప్రత్యేకమైన ఆకర్షణీయమైనారు. రథం ముందు శివ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగుతుంది. మంగళ వాయిద్యాల మధ్య శివ స్వాముల భక్తి పాటలతో భక్తులతో కలిసి రథాన్ని లాగుతూ ముందుకుసాగారు. మంగళ హారతులతో ఒగ్గు కళాకారులు, గుస్సాడి నృత్యాలు, డప్పు కళాకారుల నృత్యాలు, పోతరాజులు విన్యాసాలు, శివపార్వతుల పూనకాలతో శోభాయాత్ర జరగగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కొబ్బరి కాయలు, బెల్లం మొక్కులు తీర్చుకున్నారు.వాసవి మాతా దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి. అనంతరం ఆలయ ఈవో వి. అనూష మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మహారాష్ట్ర నుండి మహాశివరాత్రి జాతరకు వచ్చిన భక్తులు శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామిని దర్శించుకుని క్షేమంగా తిరిగి వెళ్లాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామని అన్నారు. సిఐ సుధాకర్, ఎస్సై గీత ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు, ప్రత్యేక పోలీస్ బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతి భఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, తహశీల్దార్ వాహిదుద్దీన్, ఎంపిడివో సలీం, వ్యవస్థాపక ధర్మకర్త పోరండ శంకరయ్య, సర్పంచులు కొలపాక రాధ రాజు, ఆకుల రమేష్, జగదీష్, రుశెంద్ర శంకర్ రెడ్డి, రమా భాస్కర్, శేఖర్, నాయకులు కోల శ్రీనివాస్, బొద్దుపల్లి రాజన్న, గురునాథం మల్లారెడ్డి, తేలు రాజు, శేఖర్ గౌడ్, ఆకుల రాజారెడ్డి, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, అధికారులు, పోలీస్ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/ఖానాపూర్: భారత రాష్ట్ర సమితి అధినేత,మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఖానాపూర్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.బిఆర్ఎస్ ఖానాపూర్ ఇన్చార్జి భూక్యా జాన్సన్ నాయక్ పిలుపు మేరకు మంగళవారం పార్టీ శ్రేణులు పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


నిర్మల్ టౌన్ : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు నిర్మల్ జిల్లాలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపునిచ్చిన ''గ్రీన్ ఇండియా ఛాలెంజ్''లో భాగంగా నిర్మల్ జిల్లా కొండాపూర్‌లోని తెలంగాణ భవన్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.కేసీఆర్ సంకల్పంతోనే పచ్చని తెలంగాణఈ కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ అశోక్ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ ప్రవేశపెట్టిన హరిత హారం పథకం ద్వారా రాష్ట్రమంతా పచ్చని వాతావరణం నెలకొందని కొనియాడారు.భావితరాల భవిఇష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆయన చేసిన గొప్ప సంకల్పమే నేడు మనకు పచ్చదనాన్ని అందిస్తోందని,ఆయన జన్మదినం పురస్కరించుకుని ఈ హరిత సేవలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్లు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,పార్టీ సీనియర్ నాయకులు,హరిత సేవ కార్యకర్తలు,భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొని కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



మాక్లూర్: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రంజిత్, నర్సాగౌడ్, అహ్మద్, రమేష్, సురేష్, లింగం పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో కొబ్బరి కాయలు పూజ సామాగ్రి అమ్మకం బహిరంగ వేలం

ప్రజాపక్షం/ఇల్లందకుంట : ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరికాయల అమ్మకం,పూజసామాగ్రి కొబ్బరి ముక్కలు పోగు చేయుటకు సీల్డ్ టెండర్ నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి 18న బుధవారం ఉదయం 10 గంటలకు దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించే సీల్డ్ టెండర్ ప్రక్రియకు ఆధార్ కార్డ్, 100రూపాయల బాండ్ పేపర్ తో హాజరుకావాలని సూచించారు. టెండర్ కాలపరిమితి ఒక సంవత్సరం పాటు అమల్లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దేవస్థానం ఆదాయ వనరులను పెంపొందించే దిశగా ఈ టెండర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకొనికీ లైసెన్స్ కొరకు ధరావత్ రెం డు లక్షల రూపాయలు, కొబ్బరి ముక్కలు ప్రొగు చే సుకొనుటకు ధరవత్తు లక్ష రూపాయలుగా నిర్ణయించడం అయినదని రామారావు అన్నారు.



## వృద్ధురాలిపై దాడి

**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో ఘోరం జరిగింది. ఒంటరిగా ఉన్న వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకున్న దుండగుడు ఆమెపై దాడి చేసి మెడలోని బంగారు గొలుసును ఎత్తుకెళ్లాడు. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఒద్దుల ప్రమీల అనే వృద్ధురాలు సోమవారం అర్ధరాత్రి సమయంలో బహిర్భూమికి బయటకు వచ్చారు. అదే సమయంలో అక్కడ మాటు వేసిన గుర్తుతెలియని వ్యక్తి ఆమెపై ఒక్కసారిగా దాడి చేశాడు. ఆమె కేకలు వేయకుండా నోటిలో గుడ్డలు కుక్కి, మెడలో ఉన్న సుమారు రెండు తులాల పుస్తెలతాడును బలవంతంగా లాక్కొని పరారయ్యాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు.

## పోచమ్మ స్థలానికి త్వరలోనే హద్దులు



నడికూడ మండల తహసీల్దార్ రాణి

**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామ పోచమ్మ తల్లి గుడి చుట్టూ ఉన్న స్థలాన్ని పరిశీలించిన స్థానిక సర్పంచ్ కొంగంటి తిరుపతి, నడికూడ మండల తహసిల్దార్ రాణి. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇస్తూ, స్థలం కబ్జాకు గురి కావడం పట్ల గ్రామస్తులు తెలుపగానే వెంటనే స్పందించిన తహసిల్దార్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే గుడి ప్రాంగణంలో ఉన్న పూర్తి స్థల వివరాలు తెలుసుకొని సర్వే చేయడం జరుగుతుందని గుడికి కావలసిన స్థలాన్ని త్వరలోనే హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వాటికీ కావాల్సిన భూమి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పోచమ్మ గుడి నిర్మాణ కమిటీ సభ్యులు, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షలపై ఆందోళన చెందవద్దు

డిసిఈబి సెక్రటరీ గారే కృష్ణమూర్తి

**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని ఊకల్, సన్నూరు గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను డిసిఈబి సెక్రటరీ గారే కృష్ణమూర్తి మంగళవారం సందర్శించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న ప్రీ ఫైనల్ పరీక్షల తీరు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్షలపై ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు ఇట్టి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రీ ఫైనల్ పరీక్షలు విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహించే పబ్లిక్ పరీక్షలకు దోహదపడతాయని విద్యార్థిని, విద్యార్థులు పరీక్షల నిర్వహణలో ఎలాంటి మానసికమైనటువంటి ఒత్తిడికి గురుకాకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అజ్మీర ఉమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జననాయక్ కర్పూరి ఠాకూర్ స్ఫూర్తితో సమన్యాయం

వరంగల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం పోరాడిన బీహార్ మాజీ ముఖ్య మంత్రి కర్పూరీ ఠాకూర్ (1924–1988)కు అత్యున్నత పురస్కారం దక్కిందని, ఆయన చేసిన కృషికి గుర్తుగా ఆయన మరణానంతరం ఆయన శత జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం భారతరత్న ప్రకటించి గౌరవించిందని, అలాంటి మహనీయుని స్ఫూర్తితో న్యాయవాదులు సమన్యాయం కోసం పోరాటం చేయాలని వరంగల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్ పిలుపునిచ్చారు. వరంగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన భారత రత్న, జననాయక్ కర్పూరి ఠాకూర్ 38వ వర్ధంతి ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, ఐఎల్‌పిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ మాట్లాడుతూ భారత అత్యున్నత పురస్కారమైన భారతరత్న గ్రహీతల్లో ఠాకూర్ 49వ వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ మంగళి కులంలో జన్మించిన కర్పూరి ఠాకూర్ యుక్త వయసులో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 26 నెలల పాటు జైలు జీవితం గడిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎల్‌పిఎ వరంగల్ జిల్లా కన్వీనర్ విలాసాగరం సురేందర్ గౌడ్, వరంగల్ బార్ అసోసియేషన్ కోశాధికారి సిరిమల్ల అరుణ, ఐఎల్‌పిఎ నాయకులు దయాల సుధాకర్, బండి మొగిలి, జన్ను పద్మ, గురిమిల్ల రాజు, జన్ను ప్రభాకర్, సురేందర్, ఎగ్గడి సుందర్ రామ్, ఎలమాద్రి రవి, న్యాయవాదులు డాక్టర్ జిలకర శ్రీనివాస్, గంధం శివ, కోటేశ్వరరావు, వేముల రమేష్, బండారి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాదం ఆత్మ సంతృప్తిని కలిగిస్తుంది



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పరమశివుని ప్రతిరూపంగా భావించే అన్నప్రసాదం వితరణ మహా శివరాత్రి మరుసటిరోజే చేయడం ఆత్మసంతృప్తిని కల్గించిందని ప్రముఖ న్యాయవాది, సీనియర్ సంఘసేవా సంస్కర్త యరబాటి విశ్వేశ్వర్ రావ్ అన్నారు. మంగళవారం శ్రీ భద్రకాళి వీరభద్ర సేవా సమితి ఆధ్వర్యంలో హనుమకొండలోని బాలసముద్రంలో చేపట్టిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవచేయడమనే కార్యం సంకల్పంతోనే సిద్ధిస్తుందని మాటలతో రాదని చెప్పారు. సీనియర్ పాత్రికేయులు పిన్నా శివకుమార్ సారథ్యంలో ఇంతమంది కలసి చేస్తున్న శుభకార్యం పలువురి ఆకలి తీరుస్తుందని అన్నారు. ఇలాంటి సేవకార్యక్రమాలు నిరంతరం చేపట్టడం వల్ల సమాజంలో శాంతి ఫరిఢ విల్లుతుందని, నవసమాజ నిర్మాణంలో తొలిమెట్టుగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా సుమారు 600 మందికి అన్నదానం చేశారు. వంగర గ్రామస్తులు దివంగత చోల్లేటి భద్రయ్య కమలమ్మ, గ్నార్ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు స్వీట్స్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ఉల్లేంగుల మహేష్, యన్ దిలిప్, సత్యనారాయణ రెడ్డి,నారాయణ రెడ్డి, చోల్లేటి, శ్రీధర్, చంద్రశేఖర్, గౌరిశెట్టి ధనుంజయ, పాములపర్తి కేశవ్ కుమార్, దేవునూరి రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కుర్చీ, స్టూళ్లను పాఠశాలకు అందజేసిన నాగరాజు



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండలంలోని వల్లపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మాదంశెట్టి నాగరాజు అనే దాత 10 వేల రూపాయల విలువ గల కుర్చీలు, స్టూళ్లను, పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ బోయినపల్లి మహేష్ పాల్గొని దాత తండ్రి మాదంశెట్టి ఉపేందర్‌ని సన్మానించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పాఠశాల మౌలిక వసతుల కల్పనకు సహాయం చేసిన దాతలను అభినందించారు, విద్యార్థులు మంచి ప్రణాళికతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలి అని సూచించారు. రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఉపాధ్యాయుల మార్గదర్శనంలో సన్నద్ధం కావలి అని చెప్పారు. ఉదయం సాయంత్రం జరిగే ప్రత్యేక తరగతులకు విధిగా హాజరు కావాలి అని చెప్పారు. ప్రత్యేక తరగతులలో పాఠ్యంశాలలోని సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీసి చైర్మన్ నీరజ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట స్వామి, వెంకట సుహాసిని, పద్మలత, కళ్యాణి, రమాదేవి, శోభా రాణి, ప్రేమ్ ప్రసాద్ రావు అఖిల పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలో లక్కీ డ్రా పద్ధతిలో చైర్మన్‌గా తునం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్‌గా సోమ రజినీ ఎన్నిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తొర్రూరు మున్సిపాలిటీ అబ్జర్వర్లు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నూతన చైర్మన్ తునం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజినీ, వార్డు సభ్యులతో పాటు స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, టిపిసిసి ఉపాధ్యక్షురాలు శ్రీమతి హనుమండ్ల ఝాన్సీ రెడ్డిని ఎమ్మెల్యే నాగరాజు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి పథంలో తొర్రూరు మున్సిపాలిటీ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం :** మండల కేంద్రంలో మంగళవారం భారత రాష్ట్ర సమితి కన్నాయిగూడెం మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు. 72వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఏటూరు గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కురుసం రమాదేవికి ఘనంగా షాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు, తాజా వార్డు నెంబర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**నడికూడ/ప్రజాపక్షం:** నడికూడ మండల కేంద్రంలో, వరికోల్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. వరికోల్ గ్రామంలోని శ్రీరామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, మండల మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, హనుమకొండ విద్యార్థి సంఘం విభాగం జిల్లా కో ఆర్డినేటర్ పోచంపల్లి రఘుపతి, వరికోల్ గ్రామ సర్పంచ్ దొగ్గెల కుమారస్వామి, ఉపసర్పంచ్ భుజంగరావు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నందికొండ జయపాల్ రెడ్డి, తిప్పర్తి సాంబశివరెడ్డి,లింగాల తిరుపతి, గూడెం కృష్ణమూర్తి, ప్రశాంత్ రెడ్డి, రావుల కిషన్, ఉపసర్పంచ్ రాసమళ్ళ మల్లికార్జున్, కంకణాల వినయ్, గోనెల్ శరత్, రామ్ చందర్, కిన్నెర మణి, సంఘని వేణు దేవేందర్ రావు, కాందాల అశోక్, కోడెపాక నరేష్, నారగని రాకేష్, మధుకర్ బాబా, శ్రీధర్, తదితర బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వేలేరు :** తెలంగాణ తొలిముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 72వ జన్మదిన వేడుకలు మంగళవారం వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మండలం ఇన్‌చార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మరిజె నర్సింగారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంకోసం కృషి చేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పది సంవత్సరాలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన వ్యక్తి కేసిఆర్ అని కొనియాడుతూ రాబోయే రోజులలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఇట్టబోయిన భూపతిరాజు, మరిజె నర్సింగారావు, సంపత్, మాధవరెడ్డి, కొయ్యడ మహెందర్, జాని, వెన్నం సంపత్‌రెడ్డి, కళ్యాణ్, రాజు, ఆరీఫ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి:** తెలంగాణ ఉద్యమ నాయకులు తెలంగాణ సాధికుడు కే.చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా, మంగళవారం ఎల్కతుర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కడారి రాజు, మాజీ మండల అధ్యక్షులు యేల్తూరీ స్వామి, పో రెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్, మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతురీ శంకర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మదార్, వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు మునిగడప లావణ్య, శేషగిరి,మంకని పద్మ, చెరాలు , ఉప సర్పంచులు మేకల బాబు, అంబాల అనిల్, మండల సీనియర్ నాయకులు మదన్, మోహన్ రావు, పిడిశెట్టి రాజు, వేముల శ్రీనివాస్, చదిరం నాగేశ్వర్, చెవుల కొమురయ్య తదితరులు ఉన్నారు.

